# అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తాం

సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




2లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 30, డిసెంబర్ 2023 | 16 పేజీలు




## నూకల వ్యాపారి @

# నూరు కోట్లు

- దొంగ పత్రాలతో సర్కారుకు మాస్కా
- వెలుగుచూస్తున్న జగన్మోహనుడి లీలలు
- సొంత జిల్లాలో బియ్యం దొంగలపై మంత్రి ప్రత్యేక దృష్టి
- అక్రమాల పుట్టను తవ్వుతున్న పోలీసులు
- పరారీలో నూకల వ్యాపారి

సూర్యాపేట, ప్రభాతవార్త: నూకల వ్యాపారిగా మొదలైన కాసుల జగన్మోహనుడు వ్యాపారం వందల కోట్లకు ఎలా ఎదిగింది..? తప్పుడు పత్రాలు సృష్టించి ఆయా బ్యాంకు యజమానులను మభ్యపెట్టి కోట్ల రూపాయలు రుణాలు ఎత్తి అనతి కాలంలోనే నాలుగు రైస్ మిల్లులకు యజమానిగా మారిన జగన్మోహన్‌రెడ్డి లీలలు ఒక్కొక్కటి వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వ హయంలో సీఎంఆర్ బియ్యాన్ని పెద్ద ఎత్తున అక్రమంగా అమ్మాడని ఆరోపణలు రావడంతో ఇటీవల ఈ జగన్మోహనుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించిన విషయం విదితమే.. గతంలోనే కేసు నమోదు కాగా గత ప్రభుత్వ పెద్దల సహకారంతో పోలీసుల దృష్టిలో పరారీలో ఉన్నట్లు చూపించారు.

2 లో..

## షెడ్యూల్ ప్రకటనతో

# పరీక్షలపై దృష్టి

- ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 1 నుండి ప్రాక్టికల్స్, 28 నుండి థియరీ పరీక్షలు
- సిలబస్ పూర్తితో రివిజన్ చేస్తున్న అధ్యాపకులు
- త్వరలో ప్రకటించనున్న టెన్త్ పరీక్షల షెడ్యూల్



నడిగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త : ఈసారి వార్షిక పరీక్షలు ముందుగానే జరుగుతాయని ఊహించనట్లుగానే ప్రభుత్వం ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎంసెట్‌ను ఏప్రిల్, మే మాసంలో నిర్వహించాలని, పార్లమెంట్ ఎన్నికలు కూడా సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తుగానే పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపింది. ఈ మేరకు ఇంటర్మీడియెట్ పరీక్షల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. 2023 - 24 విద్యా సంవత్సరంలో జూన్ 1న వేసవి సెలవుల అనంతరం కళాశాలలు పునఃప్రారంభమయ్యాయి. నాటి నుండి ఒకవైపు అడ్మిషన్లతో పాటు మరో వైపు తరగతులను యుద్ధప్రాతిపదికపై నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్‌ను పూర్తి చేయడం సర్వసాధారణం. ఆ తరువాత రివిజన్‌పై దృష్టిసారిస్తారు.

2వ పేజీలో...

## ప్రజాపాలనకు

# విశేష స్పందన



- సూర్యాపేటలో పాల్గొన్న నోడల్ అధికారి ఆర్‌వి కర్ణన్
- ప్రజాపాలనను తనిఖీ చేసిన కలెక్టర్
- జీరాక్స్ ధరఖాస్తు ప్రతులను కొనుగోలు చేయొద్దు

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం రెండవ రోజైన శుక్రవారం జిల్లాలో నిర్వహించారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ధరఖాస్తులు ఇవ్వడంతో ప్రజలు నేరుగా గ్రామసభలకు వచ్చి ధరఖాస్తులను అందజేస్తున్నారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ అధికారి ఆర్‌వి కర్ణన్ సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అభయహస్తం పేదలకు వరమని పేర్కొన్నారు.

2వ పేజీలో...

# షెడ్యూల్ ప్రకటనతో పరీక్షలపై దృష్టి

మెదటి పేజీ తరువాయి

ఇప్పటికే జూనియర్ కళాశాలల్లో రివిజన్ కొనసాగుతుంది. ప్రభుత్వ కళాశాలలో ్ల ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షల షెడ్యూల్ ప్రకటించడంతో విద్యార్థులు ఇకపై పరీక్షలపై దృష్టిసారించారు. ఫిబ్రవరి 1 నుండే ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 15 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నాం 12 గంటల వరకు మద్యాహ్నాం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఈసారి రెండవ శనివారం, ఆదివారం కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈసారి ఇంగ్లీష్ సబ్జెక్టుకు కూడా ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఇంటర్ బోర్డు చరిత్రలో ఇంగ్లీష్ సబ్జెకు ్టకు ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించడం ఇదే ప్రథమం. ఇప్పటికే కళాశాలల్లో విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు సిద్దం చేస్తున్నారు. కేవలం ఒక నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండడంతో ప్రయోగశాలల్లో ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రయోగాలను చేపిస్తూ విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు సిద్దం చేసే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు. రసాయనిక, భౌతిక, వృక్ష, జంతు శాస్రా ్తలకు సంబంధించి రికార్డులను కూడా రాయిస్తున్నారు. ప్రాక్టికల్స్ అయిపోగానే ఫిబ్రవరి 28 నుండి థియరీ పరీక్షలు మొదలు కానున్నాయి. మార్చి 19న థియరీ పరీక్షలు ముగుస్తాయని ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించిన షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఒక రోజు ప్రథమ సంవత్సరం, మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నాం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్‌ను విడుదల చేశారు. అదే విధంగా ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలను కూడా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 17న ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను, 19న ఎన్విరాన్‌మెంట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నాం 1 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. దీంతో విద్యార్థులను ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్, ఎన్విరాన్‌మెంట్ పరీక్షలకు ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్దం చేస్తున్నారు. జనవరిలో వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఆదివారాలు, గణతంత్ర దినోత్సవం తదితర సెలవులను మినహాయిస్తే కేవలం 15 ను ండి 20 రోజులు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలకు సమయం ఉంటుంది. దీంతో లెక్చరర్లు, విద్యార్థులను పరీక్షలకు మానసికంగా సిద్దం చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడంతో పరీక్షల్లో విద్యార్థులు నష్టపోకుండా ఉ ండేందుకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఇంటర్ పరీక్షల తేదీలు ప్రకటించడంతో ఎంసెట్ నిర్వహణపై అధికారులు దృష్టిసారించారు. ప్రతి సంవత్సరం ఎంసెట్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్, జెఇఇ మెయిన్స్ తేదీల ప్రకారం నిర్ణయిస్తారు. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 19తో ముగియనుండడంతో జెఇఇ పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించి మేలో ఎంసెట్ నిర్వహించేందుకు ఉన్నత విద్యా మండలి అధికారులు చర్యలు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో ఎంసెట్‌పై స్పష్టత వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో సరైన సమయంలో ఎంసెట్ నిర్వహించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. కాగా టెన్త్ పరీక్షలను కూడా ఇంటర్ పరీక్షలు అవగానే నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులు కూడా సమీక్ష చేస్తున్నారు. ఎక్కువ శాతం ఇంటర్ పరీక్షలు పూర్తి కాగానే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. టెన్త్ ఎన్ని సబ్జెక్టులు నిర్వహించాలి అనే అంశంపై అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. రెండు, మూడు రోజుల్లో పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ప్రజాపాలనకు విశేష స్పందన

మొదటి పేజీ తరువాయి

ధరఖాస్తుదారులకు రశీదు అందజేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలలో ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. రేషన్ కార్డు లేకపోయినా, కొత్తగా వివాహం అయిన వారు అధైర్యపడవద్దన్నారు. ప్రజాపాలనలో సమయానికి అందుబాటులో లేకపోయినా మరుసటి రోజు గ్రామపంచాయితీ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేసి రశీదులు తీసుకుని భద్రపర్చుకోవాలని కర్ణన్ సూచించారు. అన్ని కేంద్రాల్లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గ్రామసభల వద్ద హెల్ప్‌డెస్ ్కలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 475 గ్రామపంచాయితీలు, 141 మున్సిపల్ వార్డులలో నియమించిన 58 టీమ్ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన వేదిక కావాలన్నారు. ధరఖాస్తులను పరిశీలించారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జీరాక్స్ ధరఖాస్తుప్రతులను కొనుగోలు చేయవద్దని సూచించారు. గ్రామపంచాయితీ, మున్సిపల్ సిబ్బంది ఉచితంగా ధరఖాస్తు ఫారాలను అందజేస్తున్న నేపథ్యంలో జీరాక్స్ ప్రతులను కొనుగోలు చేయవద్దన్నారు. అదే విధంగా కలెక్టర్ వెంకట్రావ్ మునగాల మండలం ఆకుపాములలో నిర్వహిస్తున్న ప్రజాపాలనను తనిఖీ చేశారు. ధరఖాస్తుల స్వీకరణను కలెక్టర్ గమనించారు. తగినన్ని ధరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. రేషన్ కార్డు లేకపోయినా ధరఖాస్తు చేసుకోవచ్చని మరోసారి తెలియజేశారు. అదే విధంగా కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కూడా గ్రామసభలను నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సురేష్‌కుమార్, వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూకల వ్యాపారి @ నూరు కోట్లు

మొదటి పేజి తరువాయి

మొదటి పేజీ తరువాయి

కాగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి తన సొంత జిల్లాలో తన మార్క్ రాజకీయాలు మొదలుపెట్టారు. గత ప్రభుత్వ పెద్ద సహకారంతో పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించిన ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు ఆదేశాలు ప్రకారం వీరిపై ఉక్కపాదం మోపాడు. దీంట్లో బాగంగానే పాత కేసును పోలీసులు తవ్వుతున్నారు. ప్రస్తుతం పోలీసుల కళ్లు కప్పి జగన్మోహనుడు ప్రస్తుత పరారీలో ఉన్నట్టు సమాచారం.

**నూకల వ్యాపారంతో గేదెల పారంతో మొదలైన జగన్మోహనుడి ప్రస్థానం:**

చివ్వెంల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామ రెవెన్యూ శివారులోని కొంత వ్యవసాయ భూమిలో నూకల వ్యాపారంతో పాటు గెదె పారంను అప్పుడున్న ప్రభుత్వ సబ్సిడిల సహకారంతో ఏర్పాటు చేసి సబ్సిడీలు వచ్చిన అనంతరం ఆ గేదెలను అమ్ముకున్నాడు. ఈ ఘనుడు అనంతరం ఈ వ్యాపారంతో నష్టాలు వచ్చినట్లు ప్రభుత్వాలు చూయించాడు... అంతటితో ఆగకుండా క్లస్టమ్ మిల్లింగ్ విధానాన్ని తెలుసుకొని ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో మొదటగా ప్రారంభించిన గేదెల పారంలోనే ఓ చిన్నపాటి రైస్ మిల్లును ఏర్పాటు చేశాడు. ప్రభుత్వం నుండి వచ్చే ధాన్యం తీసుకుని తిరిగి మరల ప్రభుత్వానికి ఇవ్వకుండా రాజకీయ నాయకుల అండదండలతో తన వ్యాపారాన్ని మూడు పూవులు ఆరుకాయలుగా మొదలుపెట్టాడు. దీంతో ఆగని ఈ వ్యాపారి చుట్టుపక్కల ఉన్న రైతులను స్తానిక రాజకీయ నాయకులు అండదండలతో అప్పట్లో బెదిరింది భూముల ఆక్రమించి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగా రైస్ మిల్లులకు యజమానిగా మారి ఏకంగా దొంగ బియ్యం సామ్రాజ్యాన్ని ఏళుతున్నాడంటే ఇతని దందాలు ఈ స్థాయిలో ఉన్నాయో ఇట్లే అర్ధమవుతుంది. చివ్వెంల మండల కేంద్రానికి సమీపంలో ఒకటి వల్లభాపురం శివారులో మరొకటి సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద ఒకటి దానికి కొంత దూరంలో ఇంకొకటి తన రైస్ మిల్లు సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇటీవల సీఎంఆర్ అని పక్కదారి పట్టించి కేసులో నిందితులుగా ఉన్న ఈ వ్యక్తి ఆగడాలను అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజాపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేటలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం రాత్రి యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వార్షిక కేసులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతల గురించి ఎస్సై సుధాకర్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, చెట్ల పెంపకం ఏసిపి అభినందించారు.

# అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తాం

**సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీరశ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, ఎంపడీవో ప్రభాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంఛ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖలపై చర్చలు జరిగిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు విప్ బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. మండలంలో అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తామని, పెండింగ్ పనులతో పాటు కొత్త పనులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. 2006 నుండి 13 వరకు సర్పంచ్‌లకు గౌరవం ఉండేదని, 2014 తరువాత సర్పంచ్‌లకు మర్యాద లేకుండా పోయిందన్నారు. గతంలో ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇకపై జరగవన్నారు. పార్టీలకు ఇతీతంగా ప్రజా పాలన సాగుతుందని, ఆరు గ్యారెంటీలు గడపగడపకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్యారెంటీలను ఇంప్లిమెంట్ చేస్తే భవిష్యత్తు బాగుంటుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయబోమన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలుకే ప్రజా పాలన

**... ప్రజలనుండి ధరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ, 29డిసెంబర్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసమే ప్రజా పాలన కార్యక్రమం చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. అర్హులైనవారినుంచి అధికారులే నేరుగా ధరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీలోని 11వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి ధరఖాస్తులను స్వీకరించారు. అధికారులు ఇచ్చిన ధరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు. అధికారులు ఇచ్చిన రసీదును భద్రపరుచుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, కమిషనర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

...విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్
ఫోటో:3

చండూరు,29డిసెంబర్,(ప్రభాతవార్త):

చట్టసభల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా వికలాంగుల ఓట్లతో గద్దెనెక్కి చలామణి అవుతున్న రాజకీయపార్టీల భరతం పడతామని ,అది చండూరునుంచేనని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.శుక్రవారం చండూరు మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 76ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న వికలాంగుల సమాజానికి పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకురావాలని ,రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటి చట్టం సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి



చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చేయూత పెన్షన్ పొందుతున్న ఇల్లులేని నిరుపేద వికలాంగులందరికీ వివాహంతో సంబంధం లేకుండా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే 15లక్షల ప్రోత్సాహక బహుమతిని ఇవ్వాలని అన్నారు.వికలాంగులకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని,ఉచిత గ్యాస్,ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు.వికలాంగుల సమస్యలు పరిష్కరించి, వారి అభ్యున్నతికి దోహదపడాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు,నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడిపల్లి సుమతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు,జిల్లా అధ్యక్షుడు మత్స్యగిరి,సంఘం నూతన జిల్లా వర్కింగ్ కమిటి అధ్యక్షులు బొమ్మకంటి సైదులు ముదిరాజ్, సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న,మునుగోడు మండలాధ్యక్షుడు తలారి సహదేవుడు, మండల ఉపాధ్యక్షుడు వంటెపాక ముత్తయ్య, పరమేష్,సంఘం నాయకులు శ్రీకాంత్, ఈద పరమేష్, నకిరెకంటి వెంకన్న, బొర్ర రవీందర్, కడగాని మంగమ్మ,జాల భాగ్యమ్మ, గుండెబోయిన అలివేలు,కారింగు రేణుక, బొల్లం శేఖర్, దోమటి సత్యనారాయణ, బండారి అంజయ్య, వంటెపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ప్రజాపరిపాలన కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:

హాలియా మున్సిపాలిటీలోని 3,4,5,10,11,12 వార్డులలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని రెండవ రోజు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా అభయ హస్తం గ్యారెంటీల ధరఖాస్తు స్వీకరణ రెండవ రోజు హాలియా మున్సిపాలిటీ లో 1256 ధరఖాస్తులను స్వీకరించినట్లు హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి తెలిపారు. అదే విధంగా అనుముల మండలంలోని నాయుడుపాలెంలో 185, పంగవానికుంటతండాలో 72, పంగవానికుంటలో 208, హజారిగూడెంలో 107, కొత్తపల్లిలో 150 ధరఖాస్తులను స్వీకరించినట్లు అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మిలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, పొదిల కృష్ణ, వార్డు కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి,



నల్లగొండ సుధాకర్ చింతల దిప్తీ, అన్నెపాక శ్రీనివాస్, మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రశీద్, మున్సిపాలిటీ అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 7న అల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశం

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:



జనవరి 7వ తేదీన అల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశాన్ని నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనావత్ భాస్కర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం హాలియాలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలోనియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గంలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈసమావేశంలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలపై, హాలియాలో బంజారా భవన నిర్మాణంపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి బంజారా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్, కోశాధికారి బాణావత్ సక్రునాయక్, దీపావత్ ప్రసాద్, సపావట్ పాండునాయక్, మోతీలాల్, సీతారాంనాయక్, బూరానాయక్, మీరావత్ మునినాయక్, పద్మ, మంగ్తా, సీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులందరికీ గ్యారంటీ పథకాలను అందిస్తాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మునుగోడు అభివృద్ది ప్రధాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం కోసం నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని 4,5,6,15 వార్డుల్లో నిర్వహించిన సభల్లో ఆర్డిఓ జగన్నాధరావు, ఎపిసి మొగిలయ్యలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను అమలు చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుమన్నామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సిఐ దేవేందర్, ఆయా వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఉడతలపల్లి గ్రామానికి చేరుకున్న ఆయోధ్య అక్షింతలు

చండూరు,29డిసెంబర్,(ప్రభాతవార్త):



ఆయోధ్యలో వచ్చేనెల 22న జరిగే ప్రారంభోత్సవం,విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి పూజించిన అక్షింతలు శుక్రవారం ఉడుతలపల్లి గ్రామ సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం అక్షింతలను చండూరు సీతారామ ఆలయంనుండి తలపై పెట్టుకుని ఊరేగింపుగా ఉడతలపల్లి గ్రామానికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో బండమీది రామకృష్ణ, మెరుగు చిరంజీవి,పులకరం శేషగిరి, కావలి నరసింహ, సింగిరికొండ లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ధరఖాస్తుల పంపిణీ

చండూరు,29డిసెంబర్,(ప్రభాతవార్త):




ప్రజా పాలన అభయహస్తం ధరఖాస్తుల పంపిణిలో భాగంగా రెండవరోజు శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో గల 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తిసంజయ్ ధరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా పూర్తి చేసిన ధరఖాస్తు ఫారాలను అధికారులు ప్రజలనుండి సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లింగయ్య, గండూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగ్యానాయక్ 22వ వర్ధంతి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:



దేవరకొండ మాజీ శాసన సభ్యులు, గిరిజన ముద్దుబిడ్డ స్వర్గీయ ధీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతిని శుక్రవారం హాలియా ప్రధాన సెంటర్‌లో ఏబీఎస్ఎస్, అఖిల పక్షం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్‌నాయక్, ఏబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్షనాయక్, జిల్లా ఉపాధ్యాక్షులు రవినాయక్, డాక్టర్ రవికుమార్, జటావత్ రవినాయక్, రమావత్ రవినాయక్, బాణావత్ సక్రునాయక్, సపావట్ పాండు, మోతీలాల్‌నాయక్, రమావత్ నరేష్‌నాయక్, కుర్ర విజయ్, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, దీపావళి ప్రసాద్‌నాయక్, మునినాయక్, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

*మునగాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మ గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజసేవలో ముందుండడంతో పాటు జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు ముందుకు రావడం హర్ష ణీయమన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేందుకు వాసవి, వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో పలు రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో ముందుంటారన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా చైతన్యంలో ముందుండడాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సన్మా నించారు. మండల కాంగ్రెస్ నాయకులు భారీగా హాజరై పద్మావతిరెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఎంపిటిసిలు కాసర్ల కల్పన, ఉప్పుల రజితారెడ్డి,



నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, జానకిరెడ్డి, హరిబాబు, జైపాల్‌రెడ్డి, గరిణె కోటేశ్వరరావు, శ్రీధర్, వెంపటి వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ గవర్నర్ వంగవేటి గురుమూర్తి, అధ్యక్షుడు మణికంఠ, చిల్లంచర్ల బాబూరావు, చక్కా కిషోర్, గురునాధం, సతీష్, శంకర్, వనితా క్లబ్ సభ్యులు రమాదేవి, పద్మ, సునీత, సంగీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



సమస్యలను మర్చిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో డిసెంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రేమ, అప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయనానరు. అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, అమృతరెడ్డి, గడ్డం నర్సయయ, హమీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో గురుకుల బాలిక ప్రతిభ

*నడిగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



హనుమకొండలో జరిగిన అండర్-17 బాలికల విభాగం కబడ్డి పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలలో 10వ తరగతి చదువుతున్న కె. గీతాంజలి ప్రతిభను చాటు కుంది. ఈ పోటీలను స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభను చాటి ప్రథమ బహుమతిని సాధించింది. శుక్రవారం గీతాంజలిని ప్రిన్సిపాల్ సిహెచ్. ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వసంత, ఎ. రేణుక, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు సుధ, కరిష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నడిగూడెంకు చేరిన అక్షింతల కలశాలు

*నడిగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాల్లో పంపిణీ నిమిత్తం రామజన్మ భూమి అక్షింతల కలశాలు నడిగూడెం చేరాయి. అయోధ్య రామాలయం నుండి నడిగూడెం షిర్డి సాయిబాబా మందిరానికి అక్షింతల కలశాలను పంపగా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో అక్షింతలను పంపిణీ చేసినట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్ తెలిపారు. అక్షింతల కలశాలను ఆయా గ్రామాల దేవాలయాల్లో ఉంచి జనవరి 1 నుండి 15 వరకు ఇంటింటికి అక్షింతలు చేరేలా రామభక్తులు చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంట్లో రామజన్మభూమి అక్షింతలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రౌతు కళ్యాణ్‌రాజు, పరబ్రహ్మాచారి, సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, చిల్లంచర్ల సత్యనారాయణ, సుజాత, ఉషారాణి, విశాలక్షి, అనసూర్య, సులోచన, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం, శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాలలో శుక్రవారం ప్రజాపాలన నిర్వహించారు. గ్రామస్తుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, తహసీల్దార్ హేమామాలిని, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, ఎంపీవో లింగారెడ్డి, అధికారులు ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులంతా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, యాతాకుల వీరస్వామి, ఎల్. నాగేశ్వరరావు, టీమ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

*అనంతగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాత గోల్‌తండా, కిష్టాపురం గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు చుండూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అధికారులు గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రజాపాలన ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపివో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బాబునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం

*అనంతగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రజాపాలన ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార ్యక్రమ ంలో ఎ ంపిడివో, ఇరిగేషన డీఈ, డిప్యూటీ తహసీల్దార్, ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎఎన్ఎం, పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుబంధు అందక అప్పుల పాలవుతున్న రైతులు

*కోదాడ రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తక్షణమే రైతుబంధు సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ఎండాకాలం వ్యవసాయ సాగు పనులు ప్రారంభించిన రైతులు రైతుబంధు సాయం అందకపోవడంతో పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి వేసవి పెట్టుబడి సాయం కింద రూ. 7500 రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేటికీ మీనమేషాలు లెకి ్కస్తుండడం కాంగ్రెస్ పార్టీకి రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను సమకూర్చినా ఎన్నికల నిబంధనల వల్ల విడుదల చేయలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 రోజులు అవుతున్నా నేటికీ రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం సమంజసం కాదని చెప్పారు. వెంటనే రైతుబంధు సాయం అందించి అప్పుల బారి నుండి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## నిందితుల రిమాండ్

*నడిగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గుంజ యల్లయ్య, మురళి, అచ్చమ్మలపై దాడి చేసి గాయపర్చిన కేసులో నిందితులను శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. నవంబర్ 21న భాదితులను మేళ్లచెరువు, ఖమ్మంకు చెందిన దేవరంగుల వీరబాబు, వేముల వెంకటేశ్వర్లు, మణికుమార్, గోపి, కొండలు, దాడి చేసి గాయపర్చినట్లు ఎస్ఐ తెలిపారు.

## మున్సిపాలిటీలోని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీని జిల్లా మంత్రుల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన వేముల వీరేశమును మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో రామ్‌దుర్గారెడ్డి, కౌన్సిలర్లు పందిరి గీత, సిలువేరు మౌనిక, జిట్ట పద్మ, గోధుమగడ్డ పద్మ, జమాండ్ల జయమ్మ, కోనేటి కృష్ణ, రేముడాల లింగ స్వామి, బెల్లి సత్తయ్య, కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, జమీరొద్దిన్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ ఈ చాలన్స్ పై భారీ డిస్కౌంట్

గుర్రంపోడ్, డిసెంబర్ 29,ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల ప్రజలకి పోలీస్ వారి విజ్ఞప్తి మీమీ సొంత వాహనాలపై పెండింగ్ ఉన్న ఈ చలాన్‌లపై ప్రభుత్వం డిసెంబర్ 28/29/30 తేదిలలో చెల్లించిన వారికి ఆఫర్ ఆర్‌టిసి బస్సులు, తోపుడు బండ్లు 90శాతం, టూవీలర్స్ 80శాతం, ఆటోలు వివిధ ఫోర్ వీలర్స్ 60శాతం, భారీ వాహనాలు 50శాతంగా తగ్గించినందున ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ పెండింగ్ చలాన్‌లను క్లియర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## ఘనంగా రాగ్య నాయక్ వర్ధంతి వేడుకలు



**నాగార్జునసాగర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో జన హృదయనేత రాగ్యా నాయక్ 22వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమౌళి నాయక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ సామాజిక వర్గాల కోసం ఎంతో పాటు పడ్డాడని యువతరం అంతా ఆయన ఆశయాలు సాధించడానికి కృషిచేయాలని జోహార్ రాగ్యా నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ జి.నాయకులు ఆదాసు విక్రమ్, బాలాజినాయక్, సురేష్, వీరయ్య, మహిళా నాయకురాలు చుక్కా నిర్మల, సునందారెడ్డి, సపావత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన సభలు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 29 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సభకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి హాజరై సభలను దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జెడ్పీటిసి భానుమతి, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ రాములు, స్పెషల్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, మండల అధికారులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### :టిఎస్‌యూటిఎఫ్

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్య రంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో టిఎస్‌యుటిఎఫ్ కాలమానిని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏడేళ్ళుగా పదోన్నతులు,నాలుగు ఏళ్ళుగా బదిలీలు లేక తీవ్ర ఆవేదనకు గురైతున్నారని వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా విద్యారంగం మీద సరైన సమీక్ష జరగలేదు. ఇప్పటికైన కొత్త ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పిల్లలందరికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందరికిసమానంగా అందించుటకై సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖం రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యురాలు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచన రామ లింగయ్య, గేర నర్సింహ్మా, నలపరాజు వెంకన్న, ఆడిట్ కమిటి సభ్యులు పగిళ్ళ సైదులు, అకాడమిక్ కన్వీనర్ పడిగిపాటి నర్సింహ్మా, వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కె.రమణ, సంధ్య, ఎన్.సైదులు, కొమ్రరాజు సైదులు, ఆదిమల్ల శ్రీను, రవీందర్, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణను వెంటనే నిలిపివేయాలి

చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ పేరిట జనవరి 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు వెంటనే నిలిపివేయాలని కోరుతూ జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం రోజు జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ వెలిమినేడు గ్రామ ప్రజలతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామ ప్రజలు ఈపరిశ్రమ నుండి విడుదలయ్యే పొగ, దుమ్ము, ధూళీ కణాలతో పరిసరాలు మసిబారడం వల్ల ఆర్థికనష్టంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. పరిశ్రమ విస్తరణ చేపటినట్లయితే తీవ్రకాలుష్యంతో ప్రజలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంటుందని వాపోయారు.ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణను అనుమతులు ఇవ్వొద్దని ప్రజాభిప్రాయ సేకరణ వెంటనే నిలిపివేయాలని అందుకు అధి కారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో యువజన నాయకులు లెనిన్, సురేష్, ప్రదీప్, వెంకన్న, తదితరులు ఉన్నారు.

## ఆరో గ్యారంటీల అమలుకై ప్రజా పాలన

చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసమే ఈ ప్రజా పాలన కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 6 గ్యారెంటీలను అమలు చేయడానికి పారదర్శకంగా ఉండడం కోసమే ప్రజాపాలన కార్యక్రమం చేపట్టినట్లు ఈ కార్యక్రమాన్ని అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, స్థానిక కౌన్సిలర్ జడల పూలమ్మ, చిన్న మల్లయ్య యాదవ్, ఐదవ వార్డుకు చెందిన కాలనీ వాసులు ఉన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీల అమలు కోసం నిర్వహిస్తున్నట్లు ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 06వ వార్డు వెంకటాపురంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పందిరి గీత రమేష్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల మోహన్, ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, కొమిడాల నర్సింహారెడ్డి, నాయకులు కుక్కల మోహన్, ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, కొమిడాల నర్సింహారెడ్డి, జెర్రిపోతుల సత్యం, చిరబోయిన యాదయన్న, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్యాభివృద్ధికి దివీస్ తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, డిసెంబర్, 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ తోడ్పాటు ఎంతగానో తోడ్పడుతుందని పీపల్‌పహాడ్, యనగంటితండాల సర్పంచులు చీరిక అరుణ రంగారెడ్డిలు అన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లోని చిన్నారులకు దివీస్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించి వారికి దివీస్ సమకూర్చిన బ్యాగులు, సైండిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్‌ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



# ఆడపిల్లల పట్ల వివక్షను రూపుమాపాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):** ఆడపిల్లల పట్ల వివక్షను రూపుమాపాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి పేర్కొన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో శుక్రవారం ఐడిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన బేటి బచావో, బేటి పడావో కార్యక్రమానికి వారు హాజరై ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదివిద్దాం అనే అంశంపై తల్లిదండ్రులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలపై నేటికి వివక్ష కొనసాగుతుందని వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో రాణించగలరని తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆడపిల్లలపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి కుటుంబ సభ్యులు, ఇతరులు ఎవరైనా ముట్టుకొనే విధానాన్ని గమనించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆడపిల్లలు ఏమైనా ఇబ్బందులుంటే హెల్ప్‌లైన్ 1098 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాణాలు శ్రీనయాచారి, దంతూరి సైదులు గౌడ్, ఉపాధ్యాయురాలు సునీత, అంగన్వాడీ టీచర్లు మేడి జానకమ్మ, ఇందిర, అరుణ, అపర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**చిట్యాల, డిసెంబర్ 29, (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన చిట్యాల మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం శుక్రవారం ఉదయం 6 గంటలకు పాల భిక్షం, యాదయ్య బైక్‌పై జాతీయ రహదారి దాటుతుండగా అదే సమయంలో విజయవాడ వైపు నుండి హైద్రాబాద్ వైపు వెళుతున్న ఏపి 39యుఎస్ 7119 నెంబర్ గల వాహనం ఢీ కొట్టడంతో గాయపడ్డారు. ఇద్దరికి కాళ్లకు మరియు చేతులకు తలకు బలమైన గాయాలు కాగా వీరిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి పారిజాత నర్సింహగౌడ్ ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, డిసెంబర్ 29,(ప్రభాతవార్త):**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 11వ వార్డుకి చెందిన మంకాల నరేష్ ఇటీవల మృతిచెందారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్ హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల లింగయ్య, మారగోని యాదయ్య, ఉంగరాల పటేల్, జనగాం సత్తయ్య, అంశల సత్యనారాయణ, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, కురాకుల నరేష్, అరూరి పాండు, మాస రమేష్, వీరమల్ల మల్లేష్, మేడి ఉరాజు, చిరగోని శ్రీశైలం, వడ్డేపల్లి శివప్రసాద్, శేపూరి రామచంద్రం, మంకాల నర్సింహ్మా, రెడపాక కృష్ణ, మంకాల శ్రీను, మహ్మద్ అబ్బు, గోలి సాయి, మేడి మనోజ్, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ ఏపూరి బాలయ్య మృతి పార్టీకి తీరని లోటు

...నూనె రామస్వామి

**దేవరకొండ,29డిసెంబర్,(ప్రభాతవార్త):**




దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు ఏపూరి బాలయ్య(70) మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అన్నారు. శుక్రవారం బాలయ్య పార్థీవదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలయ్య సిపిఐ ఎర్రజెండాలోనే నిబ్బదతగల కార్యకర్తగా , నిస్వార్థ పార్టీ వ్యక్తి అని,పార్టీ ప్రతి కార్యక్రమంలో ముగ్గురు పాల్గొనేవారని అన్నారు. ఆయన అకస్మిక మరణం పార్టీకి, వారి కుటుంబానికి లోటు పూడ్చలేనిదని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జల్లెల లింగమయ్య, సహాయ కార్యదర్శి గ్యార వెంకటేష్ ,బొడ్డుపల్లి అంజయ్య, చేపూరి సైదులు, ఎనూనె వెంకటయ్య, చేపూరి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# కోటయ్య మృతి బాధాకరం

...మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,29డిసెంబర్,(ప్రభాతవార్త):**



దేవరకొండ మండలం అమ్మాటివానిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సోర్పు కోటయ్య మృతి బాధాకరంఅని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం అమ్మావాటిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోటయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, గ్రామ అధ్యక్షులు అదరపు హరికృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, వాడిత్య బాలు, ఆదరపు వెంకటయ్య, శీలం సురేందర్, ఆదరపు సైదులు, పెద్ద ఇద్దయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# నేడు బరాఖత్‌గూడెంలో ప్రజాపాలన కార్యక్రమం

**మునగాల, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేడు మండల పరిధిలోని బరాఖత్‌గూడెం, ముకుందాపురం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జరగనున్న కార్యక్రమాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు గ్రామ ప్రజలు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

# మొదలైన ప్రజా పాలన సదస్సులు

**బీబీనగర్, డిసెంబర్, 29 (ప్రభాతవార్త)**



బీబీనగర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభలను శుక్రవారం సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్‌లు హాజరై ప్రజా పాలన పథకాలపై లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జనవరి 6వ తేదీ వరకు ఐదు సంక్షేమ పథకాలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**నడిగూడెం, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)** మండలంలోని బృందావనపురం, చాకిరాల గ్రామాల్లో నడిగూడెం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో శుక్రవారం వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నడిగూడెం ఎస్‌బిఐ మేనేజర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్య క్రమం కొనసాగింది. వివిధ అభివృద్ధి నిధులపై డిజిటల్ వీడియో ద్వారా తెలియజేశారు. 2014 నుండి ఇప్పటి వరకు బిజెపి ప్రభుత్వం 210 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగవీటి శ్రీనివాస రావు, దున్నా సతీష్, ఎస్‌కె లతీఫ్, బండారు శోభారాణి, వరబ్రహ్మాచారి, లక్ష్మీకాంత్‌గౌడ్, యల్లయ్య, వినోద్, వీరన్న పాల్గొన్నారు.



# ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి (ప్రభాతవార్త):**




రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని మల్లారెడ్డి పల్లి 381 మదనాపూరం 155, తిరుమలాపురం 88, తక్కలపల్లి 164 ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎమ్మార్వో పాంశుద్దీన్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జీవనజ్యోతి చెక్కును అందించిన బ్యాంకుమేనేజరు

**రామన్నపేట, డిసెంబరు29 ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన వెలకుర్తి నీరజ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. కాగా మృతురాలు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకానికి సంవత్సరానికి 420రూపాయలను చెల్లిస్తుండగా శుక్రవారం బాధిత కుటుంబానికి మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును బ్యాంకు మేనేజరు భాస్కర్ అందించారు.



## అర్థిక సహాయం అందజేత

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 29:



హాలియా మున్సిపాలిటీకి చెందిన దోరేపల్లి వెంకటేశ్వర్లు చిన్నకుమారుడు దోరేపల్లి తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా కుటుంబ సభ్యులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం అర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వెంకటేశ్వర్లుకు 10వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫా, బుర్రి మొగులయ్య, వీబీఎస్ ప్రసాద్, వెంకన్న, గజ్జల శివా నందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్‌కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడిపూజ మహోత్సవం

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని కలెక్టర్ సమీపంలో కందుల బాలరాజు గృహంలో శుక్రవారం పడి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పడిపూజ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పడిపూజ మహోత్సవంలో అయ్యప్ప భక్తుల భజనలు అలరించాయి. గురుస్వాములు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాంపాటి శ్రీను, అశోక్, మేడం విశ్వ ప్రసాద్, శ్యామ్ సుబ్రహ్మణ్యం, కంజరశ్రీను, నిర్మల, అనురాధ, భార్గవి, మణికంఠ, మహదేవ్, కామంత్, తేజస్విని, తరుణ్, తనిష్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ రాంపూర్ తండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభల్లో అభయాసం 6 గ్యారంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాల కోసం ఎంత మంది ప్రజలు ఆర్జీలు పెట్టుకున్నారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల దరికీ అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, తహసిల్దార్ దేశనాయక్, సర్పంచులు లావణ్య, రమావత్ మంజుల మహేందర్ నాయక్, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆరు గ్యారెంటీలకు కట్టుబడి ఉన్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం గ్రామ సభలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో రూ.4లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన వారికి అందించాలనే లక్ష్యంతోనే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అంతటివెంకటేశ్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, ఎంపిడిఓ లాజర్, ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్థానాలని గెలుచుకుంటుంది

## రాజ్యాసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:




రాన్ను పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్థానాలను గెలుచుకొని మళ్ళీ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడు తుందని బిజెపి జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం బిజెపిజిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నైతిక విజయం భారతీయ జనతా పార్టీదేనని అన్నారు. గత ఎన్నికలను పోల్చుకుంటే ఈసారి ఎన్నికల్లో అత్యధిక ఓటు శాతం బిజెపికి దక్కిందని అన్నారు. గత శాసనసభలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని అదినేడు 8 మంది శాసనసభ్యులకు చేరిందన్నారు. 22 మంది శాసన సభ సభ్యులు స్వల్ప తేడాతో ఓడిపోయారని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులతో రివ్యూ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపి స్థానాన్ని గెలుచుకునేందుకు కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. వికసిత్ సంకల్ప యాత్ర దేశమంతా ప్రచారం చేస్తుందని ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బభాగ్యరెడ్డి, నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, నిమ్మల రాజ శేఖర్‌రెడ్డి, బండారు ప్రసాద్, కంకణాల నివేదితరెడ్డి, తోటపల్లి రవికుమార్, కళ్యాణ్‌చక్రవర్తి, లాలునాయక్, సాధినేని శ్రీనివాస్ రావు, యాదగిరి చారి, పోతేపాక లింగస్వామి, బోగరి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధారణ ఓర్వలేకనే గిట్టని వ్యక్తులు విమర్శలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రజలలో తనకున్న ఆదరణను ఓర్వలేకనే కొందరు వ్యక్తులు తనపై విమర్శలు చేస్తున్నారని నాగాయపల్లి ఎంపీటీసీ భర్త, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మపూర్ గ్రామంలో దళితులకు సంబంధించిన భూ సమస్యల్లోకి తనను అనవసరంగా లాగి తన పేరు పరువుకు నష్టం వాటిల్లే విధంగా కొందరు నాయకులు కావాలని తనపై బురదజల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మోత్కుపల్లి లలిత అనే మహిళ తమ భూములను, గ్రామ దళితుల భూములకు కబ్జా చేసుకున్నాడని, తనపై అభియోగం మోపుతూ సోషల్ మాధ్యమాల్లో వీడియోను పోస్ట్ చేస్తూ తనను అవమానానికి గురి చేశారని, మోత్కుపల్లి రఘు అనే వ్యక్తి రాజకీయ అండదండలతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాప్రతినిధులను, సామాన్య ప్రజలను బెదిరిస్తాడని, అందులో భాగంగానే లలిత అనే దళిత మహిళతో వీడియోలు మాట్లాడించి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. తనను మానసికంగా, రాజకీయంగా దెబ్బకొట్టాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, తాను ఎలాంటి కబ్జాలకు అన్యాయాలకు పాల్పడలేదని, ఒకవేళ తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే చట్టపరమైన ఏ శిక్షకైనా సిద్ధమని తెలుపుతూ, తనను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తులపై పరువునష్టం దావా వేస్తానని,



కావాలని తనను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాగా తమ భూములు ఎవరు కబ్జా చేయలేదని, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ దళితులకు ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశాడని, మోత్కుపల్లి ప్రసాద్, కుమార్, రాజేశ్వరి, బాలమని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుటుంబాలకు చెందిన భూ సమస్యల్లోకి కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని లాగం సరికాదని వారు తెలిపారు. రాజకీయ పబ్బం గడపడానికి ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం మంచిపద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబాల కృష్ణ రెడ్డి, చిన్న నాయక్, వార్డు మెంబర్ నరేష్ నాయక్, భాస్కర్, మహిపాల్ రెడ్డి, నవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయయోత్సవ ర్యాలీని విజయవంతం చెయ్యాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

నేడు తుర్కపల్లి మండల కేంద్రంలో బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల కాంగ్రెసన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేడు తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం జయం ఫంక్షన్ హాల్‌లో బీర్ల ఐలయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రజలకు సంక్షేమఫలాలు అందేలా చూడాలి

## మండల సర్వసభ్యసమావేశంలో ఎమ్మెల్యే వీరేశం





**కట్టంగూర్,డిసెంబర్ 29,ప్రభాతవార్త**

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమా వేశానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశం ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకావడంతో మండల అధికారులు,పలువురు ప్రజాప్రతినిధులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జిల్లా మంత్రి,రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రోడ్ల విస్తరణపనులతో పాటు, అయిటిపాములు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని భరోసానిచ్చారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా మండల అధికారులు కృషి చేయాలని సూచించారు. తొలుత పలుశాఖల అధికారులు తమ శాఖల వారీగా నివేదికలను మండల సభ్యులకు చదివి వినిపించారు. ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరిలు మాట్లాడుతూ సంబంధిత అధికారులను శాఖల వారీగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు, పూర్తయిన పనులు ఎన్ని, పెండింగ్లో ఉన్న పనులు ఎన్ని ప్రస్తుతం అవి ఏ స్థాయితో ఉన్నాయో శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేసి త్వరగా మండల పరిషత్ కార్యాలయానికి అందజేసినట్లయితే ఎమ్మెల్యే వీరేశం దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్క రించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సంబంధించిన పలు నమస్యలపై మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, పిట్టంపల్లి ఎంపిటిసి పాలడుగు హరిక్రిష్ణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్‌లు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంతో మండల తహశీల్దార్ డొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, వివిధశాఖ అధికారులు,పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులపై సమన్వయ సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



సఖి సెంటర్ నల్లగొండ నందు మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలికల మరియు మహిళల లైంగిక వేధింపులపై సమన్వయ సమావేశం బాలల పరిరక్షణ విభాగం, పోలీస్ శాఖ సఖి సిబ్బంది సమన్వయంతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి గారు మాట్లాడుతూ గృహహింస చట్టం కేసులు, ఫోక్సో కేసులు, మహిళలకు, బాలికలకు సంబంధించిన ఏ విధమైన కేసులు వచ్చినా అన్ని శాఖల సమన్వయంతో ఒకే చోట సత్వర న్యాయం జరిగేలాగా కలిసి త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. ఇందుకు అనుగుణంగా కలిసి పనిచేయడం ద్వారా బాధితులకు నమ్మకాన్ని పెంపొందించడం కోసం కలిసి పని చేయాలని తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారికి సత్వర న్యాయం కలిగించేందుకు పనిచేయాలని, అందరి కలుపుకొని పోయి వారికి త్వరగా అందించాల్సినటువంటి రిలీఫ్ ని అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష కోఆర్డినేటర్ హరిత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది మరియు సఖి కౌన్సిలర్ నాగమణి పాల్గొన్నారు.

# అర్హులకు అభయహస్తం గ్యారంటీలు : ఎమ్మెల్యే

**నకిరేకల్, డిసెంబర్ 29,ప్రభాతవార్త**



ప్రజాపాలనలో అభయహస్తం గ్యారంటీలు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందేలా అమలు చేస్తామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,ఈ సందర్భంగా శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ అందరి ఆశీర్వదంతో మీరు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.గడిసిన 10 సంవత్సరాలో పాలనలో పేద వారికి ఒక్క రేషన్ కార్డులు, ఇండ్లు రాలేదని,రాష్ట్రంలో అధికారంలో వచ్చిన 48 గంటల్లో నే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షలకు పెంపు స్కీమ్ లను అమలు చేశామని ఆయన తెలిపారు. ప్రతి స్కీమ్ లను ప్రతి ఒక్కరికి లబ్ధి పోందేలా అమలు చేస్తామని తెలిపారు.రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మన ప్రభుత్వం మన కోసం పనిచేసే ప్రభుత్వం అని తెలిపారు.వార్డులో చాల సమస్యలు ఉన్నాయి, వాటిని కచ్చితంగా పరిష్కారిస్తాం అని ఆయన తెలిపారు.శాసన సభ్యులు వెంట నకిరేకల్ నియోజక వర్గ ప్రత్యేక అధికారి ,పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సవారి మృతి బాధాకరం

## నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్



**డిండి, డిసెంబర్ 29,ప్రభాతవార్త**

డిండి గ్రామానికి చెందిన కటికర్ల సవారి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం డిండి గ్రామం లో సవారి మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ఆకాంక్షించారు. సవారి మృతి పార్టీ లోటు అని ఆయన అన్నారు.అదేవిధంగా డిండి ఎంపీటీసీ 2 బుషిపాక వెంకటయ్య పెద్దమ్మ బుషిపాక లక్ష్మమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది ఆయన వెంట ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు,సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు గిరమోని శ్రీను, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న,మాధవరం జనార్దన్ రావు, బలుముల తిరుపతయ్య ఎంప కలీం బాధమోని శ్రీనివాస్‌గౌడ్,పున్న లింగమయ్య, పోలం ఈశ్వర్ మూడవాత్ రవి, ఎండి రషీద్, పీర్ మహమ్మద్ ఎం డి బాసీత్ బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు బొడ్డుపల్లి కృష్ణ ,వడిత్య బాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**కట్టంగూర్,డిసెంబర్ 29,ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య సూచించారు. ప్రజాపాలన రెండవరోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పందెనపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా లబ్ధిదారులనుంచి దరఖాస్తులను స్వీక రించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి సుంకర బోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సర్పంచులు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నకిరేకల్, డిసెంబర్ 29,ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నకిరేకల్ యంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడి సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈసందర్భంగా సమావేశంలో పలు సమస్యలపై చరి ్చించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

త్రిపురారం,29డిసెంబర్,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులను పంపించి వారి సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రజాపాలన కార్యక్రమం ప్రజా సంక్షేమ కొరకేనని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలు అన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది.మండలంలోని అంజనపల్లి, లోక్యతండ,డొంక తండా,సత్యంపాడు తండాలలో టీం లీడర్లు తహసీల్దార్ గాజుల ప్రమీల,ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షంరాజు,కార్యాలయ పర్యవేక్షకులు ,వి. సత్యప్రభల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో మహాలక్ష్మి,గృహజ్యోతి,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలలో లబ్ది పొందేందుకు అర్హులైన లబ్దిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వచ్చే నెల 6 వరకు ధరఖాస్తులు సమర్పించే అవకాశం ఉన్నందన లబ్దిదారులు ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అవిరెండ్ల వీరయ్య,ధనావత్ హనుమంతునాయక్, ధనావత్



బాజు, ఇస్లావత్ సేవా,ఎంపిటిసిలు జయసుధ,రమాదేవి, ఏఈ జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి,ఏపివో శ్యామల,ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి.ధనావత్ భాస్కర్ నాయక్, నాయకులు మైలారుశెట్టి సైదయ్య, ఏఈవో ఎల్.స్వాతి, పంచాయతీ కార్యదర్శులు మండే ఝాన్సీ, ఎండి.అజ్మత్, అవుట పల్లవి, జల్లా ఉపేందర్, వివిద శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక, జిల్లా సివిల్ సప్లై అధికారి రాంపతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి నాగులపాటి అన్నవరం నారాయణగూడెం నాగులపాడు గ్రామాల్లో రెండో రోజు ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరు దరఖాస్తుల ద్వారా తమ కావాల్సిన పథకాలను ప్రభుత్వానికి ఈ దరఖాస్తుల ద్వారా తెలియజేవచ్చని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ



కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీ ఓ నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, ఆర్ఐ ధైద స్వప్న, సుందరి మట్టయ్య, సర్పంచులు, మీసాల రమణదేవయ్య, పంచాయితీ కార్యదర్శులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

## - తహసిల్దార్ జ్యోతి

మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని నల్లబండగూడెంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన,అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ ప్రజలంతా ప్రజాపాలనను,ప్రభుత ్వ గ్యారంటీ పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.6 గ్యారంటీల పథకాలను పొందుటకు దరఖాస్తులు నింపేవిధానాన్ని వివరించారు.ఈ సభలో సర్పంచ్ గొట్టెముక్కుల సుమలత,మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు,వీరయ్య,పెద్ది శ్రీనివాస్‌గౌడ్,ఆర్.వెంకటేశ్వరరెడ్డి,డాక ్టర్ ఎ ేణుగోపాల్,శ్రీనివాస్,సందీప్‌రెడ్డి,వెంకన్నతోపాటు అన్నిశాఖల ఉద్యోగ ులు,ప్ర ్జాప్రతినిధులు,గ్రామప్రజలంతా పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలతో స్వయం ఉపాధి

త్రిపురారం,29డిసెంబర్,ప్రభాతవార్త:



చదువుకున్న యువత నిరాశ నిస్పృలకు గురికాకుండా అందుబాటులో ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాల వనరులను సద్వినియోగం చేసుకొని, స్వశక్తితో నిలబడాలని మాజి మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి కుమారుడు మర్ల అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మర్ల అగ్రో, షిప్‌ఫామ్స్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు అనిల్‌రెడ్డిని గొర్రెల,కోళ్ల పెంపకం, వాటికి వినియోగిస్తున్న దాణా, పౌష్టికాహారంపెంపకం, మార్కెటింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తిరుమలగిరి(సాగర్) ఎంపిపి అంగోతు భగవాన్ నాయక్, రైతు నాయకులు అనుమల శ్యాంసుందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలందుతాయి

తక్కెళ్లపాడ్(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 29 ప్రభాతవార్త

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. ప్రజాపాలన రెండవ రోజైన గ్రామసభ మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లో అయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రతి నెల 4 నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 6 వరకు దరఖాస్తులు చేసుకొని వాళ్ళు అందోళన చెందకుండా తదుపరి కార్యక్రమాలు వినియోగించుకోవాలన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై ప్రభుత్వం త్వరలో తమ విధివిధానాలను ప్రకటిస్తుందన్నారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఉట్లపల్లి, శ్రీనివాస్‌నగర్, గూడూరు, ముల్కకాలువ, తక్కెళ్లపాడ్, దుబ్బతండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా 3729 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెలాఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, తహశీల్థార్ హరిబాబు, అర్‌డబ్ల్యుఎస్ ఎఇ మౌనిక, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, సర్పంచులు బోగవెల్లి



వెంకటరమణచౌదరి(బాబి), తక్కెళ్లపల్లి శ్రీనివాస్, బోగబోయిన రాజుయాదవ్, మాజీ సర్పంచ్ గుండు నరేందర్, అర్ఐ సత్యనారాయణ, ఎపిఎం కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాక రాజశేఖర్‌యాదవ్, సుచరిత్ర, పెసర యాదగిరి, గజ్జెల అనితతో పాటు చౌగాని వెంకన్నగౌడ్, గ్రామ అధ్యక్షుడు దొంతగాని బిక్షం, గుండా శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యులు కాటయ్య, చౌగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

దివ్యాంగులు సర్టిఫికెట్లు కోసం జిల్లా కేంద్ర ప్రభుత్వ అసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంపు జనవరి నెల షెడ్యూల్‌ను జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్‌పాటిల్ శుక్రవారం విడుదల చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల దివ్యాంగులు వారి లోపాలను అనుసరించి ప్రకటించిన తేదీల్లో సమీపంలోని మీ సేవా కేంద్రాల్లో రూ.35లు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. శారీరక వైకల్యం ఉన్న వారు జనవరి 5,8,20,24,30 తేదీల్లో, బుద్ధి మాంధ్యం లేదా మానసిక రుగ్మతలు ఉన్న వారు జనవరి 2న, కంటి జబ్బులు ఉన్న వారు జనవరి 3న, వినికిడి లోపం ఉన్న వారు జనవరి 11న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లా ప్రభుత్వ వైద్యశాఖలలో హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పాక్స్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణ నోటీసులు

మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పాక్స్) చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, వైస్‌చైర్మన్ వీరేపల్లి వెంకటేశ్వర్లపై 9మంది పాలకమండలి సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనవరి 18న అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టనున్నట్లు జిల్లా సహకార అధికారి అర్.కిరణ్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. తెలంగాణ సహకార చట్టం 1964లోని సెక్షన్-34(ఏ) రూల్ 24(ఏ) ప్రకారం కమటి అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడిపై ఎన్నుకోబడిన మొత్తం కార్యవర్గ సభ్యులలో సంతకం చేయబడి రాతపూర్వకమైన ప్రతిపాదన ప్రకారం ఈ అవిశ్వాస తీర్మాణ ప్రవేశాన్ని పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

త్రిపురారం,29డిసెంబర్,ప్రభాతవార్త:

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చిందిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బాబాసాయిపేట గ్రామానికి చెందిన కొండమీది సైదులు కుమార్తె ఉదయగిరి స్వాతి (31) నిడమనూరు మండలం ఇండ్లకోటయ్యగూడెం గ్రామానికి చెందిన వ్యక్తితో 2016లో వివాహం జరిగింది.గత కొన్నేళ్లుగా భర్తతో వివాదం నెలకొన్న దృష్ట్యా ఆమె తన తల్లిగారింటివద్ద తల్లిదండ్రులతో నివసిస్తున్నారు.ఇదేక్రమంలో గురువారం అర్ధరాత్రి అనుమానాస్పదంగా శుక్రవారం ఉదయం మంచంపై అచేతనంగా పడి ఉన్న ఆమెను కనుగొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి,పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి వెంకటగిరి, హాలియా సర్కిల్‌ఇన్స్పెక్టర్ గాంధీనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తండ్రి కొండమీది సైదులు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కైకూరి వీర శేఖర్ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీపరిధిలోని 19వ వార్డులో ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ హామీలను పొందడానికి కావలసిన దరఖాస్తు పత్రాలను సంబంధిత శాఖల సిబ్బందితో ప్రభుత్వమే అంద జేస్తుందని,అర్హులైన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈనెల 28నుండి జనవరి 6వరకు దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 19వవార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా,మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,ఎస్.కె.సైదా,వల్లపుదాసు కృష్ణ,వార్డు ప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్,మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనారాయణాచార్యులు,లక్ష్మీనర్సింహామూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోటేశ్

**మఠంపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త**



రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ వద్ద చోటు చేసుకుంది.దీనికి సంబంధించి పోలీస్‌లు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీమ్లాతండాకు చెందిన పానుగోతు కోటేష్ (15) నాగార్జునసిమెంట్ పరిశ్రమలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు.వ్యక్తిగత పనుల నిమిత్తం సాయంత్రం 8గంటల సమయంలో భీమ్లతండానుండి సుల్తాన్‌పూర్‌తండాలోని తన అక్క ఇంటికి వెళుతుండగాగుర్రంబోడుతండా స్టేజీ సమీపంలో అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ వద్ద ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.తండ్రి మంగ్యానాయక్ ఫిర్యాదు మేరకు మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ కేసు

## విద్యుత్‌ఘాతంతో వ్యవసాయ కూలి మృతి

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం ముకుందాపురంగ్రామంలో విద్యుత్ ఘాతంకు గురై వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గ్రామానికి చెందిన గాజనబోయిన సైదులుగౌడ్(39) వ్యవసాయపనుల నిమిత్తం కల్లూరు రెవిన్యూపరిధిలో పొలం వద్ద కరికట్టు చేసే క్రమంలో కరెంట్ మోటార్ స్టార్టర్ వైర్ తగిలి షాక్‌కు గురై ప్రమాదవశాత్తు అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు



పిల్లలు ఉండగా,కూతురి వివాహం అయింది.కుమారుడు 10వతరగతి చదువుతున్నాడు.భార్య సరిత ఫిర్యాదుమేరకు ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు తెలిపారు.

## రాజాపేటలో ప్రజాపాలన సమావేశం -ప్రజల నుంచి దరఖాస్తుల వరద

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన రాజాపేట మండలంలో శుక్రవారం రఘునాథపురం రాజాపేట గ్రామాలలో నిర్వహించారు. ఆరు గ్యారంటీల పథకాల మంజూరి కోసం రెండు గ్రామాల నుండి 1200లకు పైగా దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయి. రాజాపేటలో ఎంపీడీఓ దినకర్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఏవో మాధవి, సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి తదితర అధికారులు వివరించారు. 10 కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యుత్ శాఖ తరఫున నర్సింలు, రాజాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో 5వ తగరతి ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలోని విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరం కోసం 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు అర్హులైన వారి నుండి కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ చార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 11వ తేదీన ఎంపిక చేయబడిన పరీక్ష కేంద్రాలలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. జనవరి 6వ తేదీలోగా రూ.100 రుసుము చెల్లించి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎంపి నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని 1వ వార్డ్ దద్దనాలచెరువులో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సిసిరోడ్డు పనులకు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎంపి నిధులనుండి రూ.4లక్షలు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేశారన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులతో పరుగులు పెడుతుందన్నారు.త్వరలోనే హుజూర్‌నగర్ మెయిన్‌రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్,నందిగామ శ్రీనివాస్,తమిశెట్టి రవి,హనీఫ్,పింగళి వీరాంజనేయులు,వేముల వెంకన్న,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మీనృసింహవేణుగోపాలస్వామి ఆలయంలోధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి సుప్రభాతసేవ,ఆరాధన,గోదా అమ్మవారికి అభిషేకంమరియు అష్టోత్తరశతనామావళి,గోత్రనామాలు,సేవాకాలం, ఆరగింపు,స్వామి వారికి అమ్మవారికి ఆళ్వారులకు మంగళాశాసనాలు,13వ పాశురతాత్పర్యం,తదుపరి తీర్థప్రసాదాలవినియోగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు,ఆలయ కమిటి చైర్మన్ గందు సైదులు,అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు,వనో హరాచార్యులు,ధర్మకర్తలు సురభికుశేల్,గువ్వల కిట్టయ్య,యరగాని గురవయ్య,రాగం లింగయ్య,యరగానిపూర్ణ,చిమట సోమలింగం,లింగయ్య,గోవిందరెడ్డి,మొగిలి మధుసూదన్,కిరణ్ గౌడ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతలపాలెం డిసెంబర్ 29 ప్రభాతవార్త**



అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామ,వార్డుసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఇనుపకుతికల నర్సింహామూర్తిశర్మ అన్నారు.శుక్రవారం మండలంలోని రేబల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని తహసిల్దార్ సురేందర్‌రెడ్డి చదివి వినిపించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 4 గ్రామపంచాయితీలలో కలిపి 491 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి నాగేందర్,ఎంపిడివో జగదీష్‌కుమార్,అధికారులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

మద్దిరాల(నూతనకల్), డిసెంబర్ 29, ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్నయాదవ్‌కు ఇవ్వాలని యాదవ సంఘం జిల్లా నాయకులు ఆవుల రామ్మూర్తియాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజా సమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి కుమార్‌యాదవ్, పసుల అశోక్‌యాదవ్, సైదులు, వెంకన్న, సోమయ్య, మల్లయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోతె, డిసెంబర్ 29, ప్రభాతవార్తం



అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లభయహస్తం ఆరు గ్యారెంటీల అమలులో బాగంగా శుక్రవారం కరక్కాయలగూడెం, ఉర్లుగొండ, నరసింహాపురం తదితర గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని ఏయే పథకాలకు దరఖాస్తు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు అధికారులు, సిబ్బంది తగిన అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లబ్ధిదారుల రసీదు అందజేయాలన్నారు. అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రతి కుటుంబానికి అందే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, ఉర్లుగొండ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లు, రావుల సునీతమ్మ, బొల్లం లింగయ్య, వెంకన్న, ప్రసాద్, సైదులు, ఉపేందర్, సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పజా పాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్‌డిఆర్

పెన్‌పహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి, నాగులపాటి అన్నారం నారాయణగూడెం నాగులపహాడ్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో ప్రజలు అందించిన దరఖాస్తులను మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను అదికారులు అర్హులైన ప్రతి ఒక్కరి వద్ద స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల లబ్ది కోసం ప్రజలు దరఖాస్తు పారం నింపి అధికారులకు అందించి ప్రభుత్వ పొందాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, జిల్లా నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేటి మల్లేశం సేవలు చిరస్మరణీయం

ఆలేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ఆలేటి మల్లేశం సేవలు చిరస్మరణీయమని ఇద్దమ్మ గుడి చైర్మన్ ఆలేటి ఎల్లయ్య అన్నారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో ఆలేటి మల్లేశం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి తను చేసిన ఎనలేని సేవలు వేల కట్టలేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి రమేష్, బాలకిషన్, మైసయ్య, నరసింహులు, అజయ్, రవి, రమేష్ ఎలేందర్ పాండు, మల్లేస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తా:

నూతనకల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన కార్యక్రమంలో బాగంగా అభయ హస్తం దరఖాస్తు పారములను ప్రజలకు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఇంటికి దరఖాస్తు పారములు అందజేయబడతాయని దరఖాస్తు పారంతో పాటు జత చేయవలసిన జిరాక్స్‌లను సిద్దంగా ఉంచుకొని గ్రామంలో గ్రామసభ నిర్వహించిన రోజు దరఖాస్తు పారంతో జత పరచి అందజేయాలని కోరారు. దరఖాస్తు పారాలను అందజేసే సిబ్బందికి ప్రతి ఇంటికి దరఖాస్తు పారాలు అందే విధంగా బాద్యతలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శర్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

నూతనకల్, డిసెంబర్ 29, ప్రబాతవార్త:

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌ను వారి నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్యే స్పందించి అన్ని సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి ఉషారామ్ కిషన్‌రావు, నాయకులు గోరుగంటి మోహన్‌రావు, నూకబత్తిని జానయ్య, ఉప్పుల పాపయ్య, మురళి, మడ్డిపెద్ద లింగయ్య, ఎల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## పేకాటరాయుళ్ల అరెస్ట్

త్రిపురారం,29డిసెంబర్,ప్రభాతవార్త:

త్రిపురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామ శివారులో గల పొలంలో శుక్రవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పేకాట శిభిరం పై దాడి చేసి ఎనిమిదిమందిని అదుపులోకి తీసుకుని,వారి నుండి 41,250 నగదు 8 సెల్‌ఫోన్‌లు,8బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కైకూరి వీరశేఖర్ తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడినవారిలో సూర్యాపేట జిల్లా నేరేడు మండలం చిల్లపల్లి గ్రామానికి చెందిన నల్లమేకల కృష్ణ, త్రిపురారం మండలానికి చెందిన కటకం నాగభూషణం ఇల్లందుల ఆనంద్, నిడమనూరు మండలం ముకుందాపురం గ్రావ ానికి చెందిన పనస రాంబాబు, బాబుసాయిపేటకు చెందిన చెదురుపల్లి జానయ ్య,పెద్దదేవులపల్లికి చెందిన బోగోజు నాగచారి , సత్యనారాయణపురంకు చెందిన ఇల్లెందుల ఎల్లయ్య ,మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతి జాన్‌రెడ్డిలు ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగాఎస్ఐ మాటాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. పేకాట శిభిరంపై దాడిలో ఏఎస్ఐ ఎస్.రామయ్య, సిబ్బంది ఈపూరి వీరయ్య, నాగేశ్వరావు , నరేందర్, శ్రీను, అనిల్ , తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన

పెన్‌పహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారినికే ప్రజా పాలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల లబ్ది కోసం ప్రజలు దరఖాస్తు పారం నింపి అదికారులకు అందించి ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నారాయణగూడెం గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గార్లపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను యువజ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తాళ్లపల్లి మహేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ ఏడవ వార్డులో ప్రజల నుండి దరఖాస్తులు బారీ ఎత్తున దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందే అందుకే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తోనే సబండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి గణేష్, తమ్మిడి పద్మరావు, కాసుల బాస్కర్, శాంతం స్వామి, ముగ్గ సమ్మయ్య, చింతల చింటూ, చొప్పదండి మహేస్, యాట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో గురుకుల కాంట్రాక్టర్లు

### -గురుకులాల జాయింట్ సెక్రటరికి వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తరపున శుక్రవారం గురుకులాల జెంట్ సెక్రెటరీని కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. గత ఐదు నెలలుగా గురుకుల పాఠశాలలోని పని చేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టర్స్ అందరికీ ఇప్పటివరకు బిల్స్ రాలేదని అయోమయంలో ఉన్న కాంట్రాక్టర్స్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవస్థను కేవలం కాంట్రాక్టర్స్ మాత్రమే నడిపాస్త ఉండు, ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన తమ యొక్క సమస్యను పట్టించుకోక పోవడంతో గురుకులాల జైన్ సెక్రటరీ శారదని కలిసి వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. ఈనెలలో బిల్స్ రాకపోతే జనవరి నుంచి బంద్ చేస్తామని సెక్రటరీకి తెలియజేశారు. ఒకవేళ కాంట్రాక్టర్స్ బందు చేస్తే 800 గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్డుపై పడే ప్రమాదం ఉంది, కావున ప్రభుత్వం గుర్తించి వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ వేయాల్సిందిగా గురుకుల కాంట్రాక్ట్ అసోసియేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామర్థ్య జగన్, దుర్గని శ్రీను, ఎర్రోళ్ల శీను, నర్సింగరావు, కె.యాదగిరి, పి.ప్రవీణ్ కుమార్, శ్రీనివాస చారి, మరోజ్ స్వప్న, సాయిలు, జగన్నాధ్ తదితరులు పాల్గొన్నారు.



## హయత్‌నగర్‌లో పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభం

### పారంభించిన డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు బీ.సాయిశ్రీ

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ యొక్క నూతన శాఖను హయత్‌నగర్ పట్టణంలో శుక్రవారం ఎల్.బీ.నగర్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు బీ.సాయిశ్రీ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ .. బ్యాంకు అందిస్తున్న సేవలన్నింటిని హయత్‌నగర్, హయత్ నగర్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ .. కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా బ్యాంకు సేవలందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ఎల్.ఎన్.ఎస్ బ్యాంకు చైర్మన్ మందడి వెంకట్‌రెడ్డి, గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్, బ్యాంకు వైస్ చైర్మన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్‌లు సీత దామోదర్, బోగ విజయ్‌కుమార్, చిక్క క్రిష్ణ, పున్న లక్ష్మినారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లల మర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్, మాజీ చైర్మన్‌లు సీత హరినాథ్, కర్నాటి పాండు, చిట్టిపోలు శ్రీనివాస్, సీత దామోదర్, మేనేజర్ తూర్పు చంద్రశేఖర్‌రెడ్డి, బ్యాంకు వ్యవస్థాపకులు, ఖాతాదారులు, వాటాదారులు, స్థానికులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## రఘునాధపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభను ప్రారంభించిన బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో అభయాహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఆరు గ్యారెంటీ కోసం ప్రజల దరఖాస్తులు సేకరించి ప్రతి లబ్ధి దారులకు న్యాయం జరుగుతుందని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పద్మావతి, ఎంఆర్‌ఓ దామోదర్, గ్రామ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, పిఆర్ఏఈ పూర్ణచందర్, ఎంపీఓ దినకర్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ రమేశ్, సలీమ్ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, ఇతర అధికారులు, బల్ల యదేశ్, బల్ల మురళీ, చల్లురి పోచయ్య, చల్లురు యాదగిరి, బత్తం అశోక్, తమ్మలి అశోక్, బత్తం కిరణ్, మరమైన సోమయ్య, బతెం బాలరాజు, కటకం గణేష్, రచ్చ నర్సింహులు, నారాయణ, లాలయ్య, పిట్టల నరేష్, సామల పరమేష్, బింగి గణేష్, బీదని శ్రీధర్, గద్దమిది రాజు పాల్గొన్నారు.



## రఘునాధపురం గ్రామసభలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘు నాధపురం గ్రామంలో శు క్రవారం ప్రజాపాలన గ్రామ సభలో ప్ర భుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాటా్లడారు. అభయహస్తం గ్యారెంటీల దర ఖాస్తుల సేకరణ వివ రాలను అధికారుల నుండి అడిగి తెలుస ుకున్నారు. ప్రజల వద్దకే పాలన అనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. రఘునాధపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రఘునాధపురం చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ కోసం తోర్పడతానని తెలిపారు. దీంతో పాటు రఘునాధపురం మండలం ఏర్పాటు కోసం సంబంధిత మంత్రులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బూడిగే రేణుక పెంటయ్య, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, తహసిల్దార్ దామోదర్, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైతు బంధును విడుదల చేయాలి -సీపీయం

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



రైతు పెట్టుబడి సహాయం కోసం వెంటనే రైతు బంధును రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని సీపీయం సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రైతులు ఇప్పటికే నా ట్లు వేశారు కానీ ప్రభుత్వం రైతులకు సహాయం ఇప్పటి వరకు అందిం చల ేదని, ఇప్పటికే నాట్లు ఎక్కువగా పూర్తి అయ్యాయని, రైతులు ఎరు వ ులను తెచ్చుకోవడం కోసం ఇబ్బ ందులు పడుతున్నారని , అందుకే స్పందించి వెంటనే రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

*మోతె, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*



మనం తీసుకునే నిత్యం ఆహారంలో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రావిపహాడ్ రైతు వేదికలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుదాన్యాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోజు రోజుకు మనం తీసుకునే రసాయని ఆహారంతో షుగర్, బీపి క్యాన్సర్, ఇంకా అనేక జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. దీంతో గ్రామంలోతో పాటు పట్టణాల్లో కూడా షుగర్, బీపీ, జబ్బులు సహజమయ్యాయని, భవిష్యత్తులో క్యాన్సర్ జబ్బు కూడా అందరికి సోకే ప్రమాదం ఉందన్నారు. కాబటి ఇప్పటి నుండే మన జీవనశైలిని మార్చుకొని పాతకాలం నాటి పంటలైన రాగి, కొర్రలు, అండ్ కొర్రలు, సాములు, అరికలు, జొన్నలు, సజ్జలు తదితర పంటలను రైతులకు ఉన్న కొద్దిపాటి భూములలో పండించుకొని ఆహారంగా తీసుకోవాలన్నారు. దీంతో మనతో పాటు మన భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యంగా ఉండాలన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అనంతరం నిర్వహించిన చిరుదాన్యాల ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చామలేటి కోటేష్, అభ్యుదయ రైతు పందిళ్లపల్లి మల్లారావు విస్తరణ అధికారి కార్తీక్ రైతులు పాల్గొన్నారు.

## నేడు వలిగొండకు ఎమ్మెల్యే కుంభం రాక

*వలిగొండ, ప్రభాతవార్త :*



నేడు వలిగొండ పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంపై స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే గ్రామ సభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారు.

## తొలిమెట్లు, ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని యాదాద్రి జిల్లా ఏఎంవోజే శ్రీనివాస్ ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా గురువారం జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు పెసరు లింగారెడ్డి, శ్రీహరి అమ్మంగార్‌లతో కలిసి ఆయన యాదగిరిగుట్ట మండలంలోని వివిధ పాఠశాలలను పరిశీలించారు. బోధనాభ్యాసన ప్రక్రియలను క్రమ పద్ధతిలో కొనసాగింఆలని ఆయన సూచించారు. విద్యార్ధుల హాజరును ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. 10వ తరగతి విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి, లక్ష్య కార్యక్రమం ప్రకారం వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మండలంలోని దాతారుపల్లి, మల్లాపురం జి.ప.ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను వారు పరిశీలించారు. ఈ

# ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్,జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌లు అన్నారు.శు క్రవారం మండలంలోని రోళ్లవారిగూడెంగ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగాఉన్న సమయంలో మంజూరైన రూ.4లక్షల నిధులతో చేపట్టిన సిసిరోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు .అహంకారపూరిత బిఆర్ఎస్ పార్టీకి,ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు.మంత్రి ఉత్తమ్ ఆనాడైనా,ఈనాడైనా,ఏనాడైనా పాలకవీడుమండల అభివృద్ధికి విశేషరీతిలో నిధులుమంజూరు చేస్తునే ఉన్నారని చెప్పారు.అందుకే తాజాగా జరిగిన ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పాలకవీడు మండలంనుండే కాంగ్రెస్‌పార్టీకి అత్యధిక మెజార్టీ అందించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ,ఉపసర్పంచ్ రావుల కోటయ్య,ఎంపిటిసి దొంగల వెంకటయ్య,నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి,ఎస్కె.రాజ్‌బడే,హిమాంసాహెబ్,చిలకబాబు,సురబి సైదులు,కాకునూరి



నాగయ్య,మేడారపు శ్రీను,పోరెడ్డి సైదిరెడ్డి,జాన్‌రెడ్డి,చిన్న నర్సిరెడ్డి,నాగుల్‌మీరా,ఎస్‌కె.లాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో కాంగ్రెస్‌పార్టీకి పెరుగుతున్న ఆదరణ

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

గడీలపాలన పోయి ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఇకపై నేరేడుచర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగుకావడం ఖాయమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని సోమారం గ్రామంలో పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను వందరోజుల్లో అమలుచేయడం ఖాయమన్నారు.ఇందులో భాగంగా ఇప్పటికే మహిళలకు బస్సుప్రయాణం అందుబాటులోకి వచ్చిందని,మరో 5 గ్యారంటీల అమలుకు అభయహస్తం పేరుతో ప్రజాపాలన శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్నారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి,పెద్దపంగ అంజయ్య,పెద్దపంగ ప్రవీణ్,ంవి,రహీముద్దీన్, షకీల్,అజీద్,కరీం,కృష్ణారావు,శ్రీను,కర్ణాకర్,వెంకటేశ్వర్లు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,డిపివో యాదయ్య

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,డిపివో యాదయ్య,జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మలు సూచించారు.శుక్రవారం మండలంలోని పెంచికల్‌దిన్నె,దిర్శించర్ల గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుదారులకు వివరాలను నమోదు చేసుకొని తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు.ఆ రశీదును దరఖాస్తుదారులు భద్రపరుచుకోవాలని సూచించారు.ప్రజల నుండి జనవరి 6వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.గ్రామాలలో ప్రతి 100కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తాము తీసుకువెళ్లిన దరఖాస్తులనునింపి గ్రామ సభలకు హాజరుకావాలని సూచించారు.స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.రేషన్‌కార్డ్ ఉంటేనే దరఖాస్తు చేయాలనే నిబంధనలేదని,ఆధార్‌కార్డ్ జిరాక్స్‌ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నర్సయ్య,వైస్‌ఎంపిపి తూళ్లూరి లక్ష్మినారాయణ,విద్యుత్ డిఈ



వెంకటకృష్ణయ్య,ఏడిఏ సక్రునాయక్,తహసిల్దార్ సైదులు,ఎంపిడివో శంకరయ్య,ఎంపివో విజయకుమారి,విద్యుత్‌శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్,సర్పంచ్‌లు మాదని సైదులు,సుంకరి వాణి శ్రీరాంమూర్తి,ఎంపిటిసి లింగయ్య,పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్,కార్యదర్శులు,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాలుర బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

మిర్యాలగూడ,డిసెంబర్ 29 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బాలబాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక ఈనెల 31న ఉదయం 11గంటలకు బిసి బాలుర పాఠశాల హిల్‌కాలనీ నాగార్జునసాగర్ నల్లగొండ జిల్లా నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామినేని భూలోకరావు, జి.కర్తయ్యలు తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే బాలబాలికల వయస్సు 20 ఏళ్ల లోపు, బాలురు 70కిలోలు, బాలికలు 65 కిలోల బరువును కలిగిఉండాలన్నారు. ఎంపికైన బాల బాలికల జట్లు జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరగనున్న 49వ తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా పోటీల్లో జిల్లా జట్లు పాల్గొంటాయన్నారు. ఈ ఎంపికకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులందరు హాజరుకావాలని కోరారు.

## ఆత్మహత్య ప్రయత్నం, కేసు నమోదు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఆత్మహత్య ప్రయత్నంతోపాటు బెదిరింపుచర్యలకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు.శుక్రవారం విలేకరులకుతెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం కెజెఆర్ కాలనీకిచెందిన ధనావత్ వాగ్యానాయక్ నేరేడుచర్ల పట్టణంలో నల్లగొండ జిల్లా కేంద్రసహకార బ్యాంక్‌లోకి శుక్రవారం పెట్రోల్ బాటిల్‌తో ప్రవేశించి తనకు మిర్యాలగూడ బ్రాంచ్‌లో ఉన్న బిజినెస్‌లోన్ మాఫీ చేయాలని లేనిచో ఆత్మహత్య చేసుకొని చనిపోతానని బెదిరించినట్లు తెలిపారు.సహకారబ్యాంక్ ఉద్యోగి పేరం లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# సామాజిక మాధ్యమాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త



విద్యార్థినీ,విద్యార్థులు సామాజిక మాధ్యమాలపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ,మహిళ సాధికారత కేంద్రంమిషన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మాదంశెట్టి చైతన్య అన్నారు.శుక్రవారం నేరేడుచర్ల జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సోషల్ మీడియాపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.సోషల్ మీడియాపట్ల అవగాహన కల్పించడంతోపాటు కెరీర్ గైడెన్స్,పోక్సో యాక్ట్ గురించి వివరించారు.బాల్యవివాహాలపై అవగాహన,పరిశుభ్రత నిర్వహణ,లింగసమానత్వం,స్కూల్‌డ్రాప్,అవుట్ హెల్ప్‌లైన్స్ గురించివివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుబట్టు మధు,జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్,జూలూరి రేవతి,ఉపాధ్యాయులు మాతంగి సైదులు,వెంకటేశ్వరరావు,ప్రభాకర్‌రెడ్డి,భవాని,రవికుమార్,కృష్ణ,ప్రసాద్,అన్నపూర్ణ,నగేష్,లాల్‌సాహెబ్,విజయలక్ష్మి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనవారికి సన్మానం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నికైన సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు కట్టా మాధవి,బండావత్ సైదులును శుక్రవారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువాలు ,పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మాలయన్స్‌క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌సభ్యులు జిలకర రామస్వామి,సీతారాంరెడ్డి,కొప్పు రంగారెడ్డి, శ్రీనివాసరావు,విశ్వనాద్,రవీందర్‌రెడ్డి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 8 నుండి గోదావరి జలాలు

ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

గోదావరి జలాలు జనవరి 8 నుండి ఆరుతడి పంటలకు మాత్రమే ఇవ్వనున్నట్లు ఇరిగేషన్ డిఈ నగేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే గోదావరి జిల్లాలు సూర్యాపేట నియోజకవర్గంలో ఆరుతడి పంటకు మాత్రమే మార్చి వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ పిల్లర్ కుంగిన కారణంగా యాసంగి సాగుకు చివరి భూములకు ఆరుతడి పంటలకు మాత్రమే నీరు ఇవ్వన్నట్లు తెలిపారు. రైతులు గోదావరి జలాలను సమక్రమంగా ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## జిల్లా మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ ఆరోపణలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి కామెంట్స్



సూర్యాపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది అని అడ్డగోలు హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీస్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. సూర్యాపేట మీడియాతో మాట్లాడిన జగదీష్‌రెడ్డి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ ఆరోపణలపై విరుచుకుపడ్డారు. గతంలో ఏ అప్లికేషన్ లేకుండా లబ్దిదారులను ఎంపిక చేసాం అన్నారు. తమ హాయంలో దళారి వ్యవస్థ లేకుండా ఆన్లైన్ సిస్టం పెట్టాం అన్నారు. 6 గ్యారెంటీల దరఖాస్తు పారాలు అసంబద్ధంగా ఉన్నాయని, కౌలు రైతులను పాస్ పుస్తకం నంబర్లు అడుతున్నారని, ఉద్యమకారులను కేసుల వివరాలు అడుగుతున్నారని మండిపడ్డారు. వారి హాయంలో ఎఫ్ఐఆర్ వివరాలు లేకుండా, రికార్డులు లేకుండా చేసి ఇవాళ వివరాలు అడుగడం హాస్యాస్పదం అన్నారు. పరిపాలన చేయమని అధికారమిస్తే శ్వేత పత్రాలంటూ తప్పించుకుంటున్నారని అన్నారు. ఒక్క పత్రానికే ఆగమై వాళ్లది వాళ్లకే అర్థంకాక తోకముడిచారని అన్నారు. అసెంబ్లీలో సోయి లేకుండా మాట్లాడి పలచనైయ్యారని ఎద్దేవా చేశారు. అప్పులు లేకుండా అన్ని చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారు. అలా చేస్తే మీ నాయకత్వాన్ని అంగీకరిస్తాం అన్నారు.

## రాగ్యానాయక్ అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -రక్తదానం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి దివంగత మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ సేవలు చిరస్మరణీయమని, అయన అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ 22వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి, అర్టీసి బస్టాండ్ ఎదుట రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అర్టీసి బస్టాండ్ అవరణలో కాంగ్రెస్ మాజీ చీఫ్‌విఫ్ దీరావత్ భారతిరాగ్యానాయక్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్‌లతో కలిసి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రారంభించారు. తొలుతగా ఎమ్మెల్యే బిఎల్అర్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్అర్ మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారానికి రాగ్యానాయక్ ఎంతో కృషి చేశారన్నారు. స్కైలాబ్‌నాయక్ యువసేన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య,



మాజీ సభ్యులు పగిడి రామలింగయ్యయాదవ్, ఎంపిపి నందినిరవితేజ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, సిద్దూనాయక్, శ్రీనివాస్, మాలోతు దశరథనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో కృంగిపోయిన హైలెవల్‌కాజ్‌వే బ్రిడ్జి..పట్టించుకోని అధికారులు

### స్పందించి పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లో నాణ్యతా ప్రమాణాలు లోపించి కుంగిపోయిన హైలెవల్‌కాజ్‌వే బ్రిడ్జిని శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పరిశీలించారు. గత ప్రభుత్వ హయంలో నిర్మించిన ఈ వంతెన నాణ్యత ప్రమాణాలు లోపించి, కృంగిపోయి పగుళ్ళు ఏర్పడడంతో ప్రమాదకరంగా మారింది అంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో నాయకులు అధికారులతో కుమ్మక్కై నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారని, మూడు నెలల ముచ్చటగా వేసిన కొద్ది రోజులకే బ్రిడ్జి కుంగిపోయి పగుళ్ళు వచ్చాయని అరోపణలు వ్యక్తం చేశారు. బ్రిడ్జి అనుకొని వ్యవసాయ పంట పొలాలు ఉన్నాయని, వచ్చే వర్షాకాలంలో తీవ్ర వరద వస్తే బ్రిడ్జి కొట్టుకపోయి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సందర్భంలోనే బిఎల్అర్ దృష్టికి తీసుకపోవడంతో సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన మాట



ప్రకారం బ్రిడ్జి పరిశీనలకు రావడం హర్షనీయమన్నారు. అనంతరం బిఎల్అర్ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకపోయి కుంగిపోయిన బ్రిడ్జిస్థానంలో నూతన బ్రిడ్జి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్, చౌగాని వెంకన్న, గ్రామస్తులున్నారు.

## పశ్య వెంకటరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు దివంగత కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి మృతి సిపిఐపార్టీకి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులుగన్న చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం ఇటీవల దివంగతులైన సిపిఐ నాయకులు పశ్య వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతంలో సిపిఐ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో వెంకటరెడ్డి చురుకుగా పాల్గొనేవారన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.వెంకటరెడ్డి ఆశయసాధన కోసంసి పిఐ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు యల్లావుల రాములు,సిపిఐజిల్లా కార్యవర్గసభ్యులు ధూళి పాల ధనుంజయనాయుడు,మహిళ సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి దేవరం మల్లీశ్వరి,పట్టణ కార్యదర్శి గుండువెంకటేశ్వర్లు,యల్లబోయిన సింహాద్రి,కత్తి శ్రీనివాసరెడ్డి,లక్ష్మి,పశ్య పిచ్చమ్మ,దేవరం నరేందర్‌రెడ్డి,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా సహస్రనామాలతో కుంకుమార్చనలు

మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసఉత్సవకార్యక్రమాల్లో భాగంగా సహస్రనామాలతో కుంకుమార్చనలు,పంచామృత అభిషేకములు,13వ భాగం తిరుప్పావైపాశుర పఠనం ,ప్రవచనములు, సప్తహారతులు,దైవనామస్మరణ భజనలు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి.శ్రీదుర్గాదేవి ఆలయంలో అష్టోత్తరశతనామాల సామూహిక కుంకువార్చనలు,అభిషేకములు,మంగళహారతులు,గుడిసేవలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ 6 గ్యారంటీ పథకాలను అందిస్తాం

మేళ్ళచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని యతి రాజవ్రరంతండలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన,అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణసభలో ఎంపిడివో మహ్మద్ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ అర్హులందరికీ 6 ప్రభుత్వ గ్యారంటీల పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ,గ్యారంటీ పథకాల గురించి వివరించారు.ఈసభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు,సర్పంచ్ బాణోతు లక్ష్మి,అధికారులు నాగేశ్వరరావు ,మంత్రి ప్రగడ శశిధర్,రంగరాజు,శైలజ,కృష్ణ మోహన్,నజీర్, కృష్ణయ్య,వీరనాగరాజు,దీప్తితోపాటు అన్నిశాఖల ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.



## రాగ్యానాయక్ సేవలు చిరస్మరణీయం

తిరుమలగిరి సాగర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:

రాగ్యానాయక్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి, మండల అధ్యక్షులు రమావత్ కృష్ణానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు అంగోతు బాలునాయక్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో దివంగత నేత స్వర్గీయ దీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతి సందర్భంగా వారు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాగ్యానాయక్ మన మధ్యలో లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారు చేసిన కృషి మరువలేమన్నారు. వారి అశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంగోతు నరేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బిచ్చాలునాయక్, హరినాయక్, రమేష్‌నాయక్, జవహర్‌నాయక్, నాగనాయక్, సురేష్‌నాయక్, రాజునాయక్, జానునాయక్, పాండునాయక్, నెహ్రూనాయక్, రంగానాయక్, పుణ్యానాయక్, నాగేందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రకటించి వాటిని అమలు చేసే విధానంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన కార్య క్రమంలో లబ్దిదారులు చురుకుగా పాల్గొని దరఖాస్తులను సమర్పిం చుకుంటున్నారు. మండల పరిది లోని చిట్యాలపల్లి, దేశాయిపేట, గుమ్లాపూర్ గ్రామాలలో ఎంపిపి చిలుక రవీందర్ పర్యటించి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి పట్టణంలోని పలు ప్రజా పాలన కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ పి శాంతి కుమార్ పరిశీలించారు. వచ్చే లబ్దిదారులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైనవారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ జక్కని నరేందర్, ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజ గోపాల్‌రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో ప్రతి శుక్రవారం ఫిజియోథెరపి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌లో ప్రతి శుక్రవారం ఫిజియోథెరపి సేవలు అందుబాటులో ఉంటాయని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఫిజియోథెరపిస్తు విజయలక్ష్మి పిల్లలను క్షుణ్ణంగా పరిశీలించి ఫిజియోథెరపి చేశారు. ప్రతి శుక్రవారం అంగవైఖల్యం కలిగిన వారికి భవిత సెంటర్‌లో ఫిజియోథెరపి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. భవిత సెంటర్‌లో ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకొల పద్మలు పిల్లలకు పలు అంశాలపై మానిసక సామర్థ్యాలను పెంపు చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అంగవైఖల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు వారి పేరును నమోదు చేసుకుని ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పిల్లలకు ఉన్న మానసిక రుగ్మతలను అంగవైఖల్య రుగ్మతలను దూరం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమవంత సహకారాన్ని అందించాలని అన్నారు. ఈ సెంటర్‌లో సేవలు



అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలు అభినందనియమని అభినందించారు.

# ప్రజల వద్దకు ప్రజా పాలన

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాల, పెద్దపల్లి పట్టణంలోని 10, 11వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభల్లో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటూన్నమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబ వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వంఅమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూదన్ శర్మ, ఎంపిఇఓ రాజు, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపిఓ సుదర్శన్, ఎలక్ట్రిసిటీ ఏఈ కోటేశ్వర్ రావు, సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, ఎపిఎం దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కడార్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నూగిళ్లమల్లయ్య, భూతగడ్డ సంపత్, ఉప్పు రాజు, పూదరి మహేందర్, అమిరిశెట్టి సతీష్, తూముల సుభాష్, సుదమల్ల అమ్రేష్, పాగాల శ్రీకాంత్, ఎరుకల రమేష్, ఎండి.సర్వర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వేముల రాజు, బొడ్డుపల్లి తిరుపతి, ఎండి.న.నదీం, అన్వర్, బబ్లూ, కటికినపల్లి రవి, సతీష్, అమిరిశెట్టి తిరుపతి తదితరులున్నారు.

## అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

అభయ హస్తం గ్యారెంటీ పథకాలలో అర్హులు లబ్ధి పొందడానికై రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభల్లో శుక్రవారం సాయంత్రం వరకు ప్రజల నుంచి పదకొండువేలకు పైగా దరఖాస్తులు స్వీకరించారు. గురువారం ఒక్క రోజే 6990 దరఖాస్తులు రాగా, రెండవ రోజు



శుక్రవారం సాయంత్రం 5గంటల వరకు నాలుగు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం ఉదయం 9, 10, 11, 12, మధ్యాహ్నం 13, 14, 15, 16 డివిజన్‌లలో వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభలలో రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్‌తోపాటు స్థానిక కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. కాగా శనివారం ఉదయం 17, 18, 19, 20, మధ్యాహ్నం 21, 22, 23, 24 డివిజన్‌లలో ఈ వార్డు సభలు నిర్వహించనున్నారు.

## రెండవ రోజు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

జూలపల్లి,ప్రభాతవార్త :

ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం రోజున జూలపల్లి మండలంలో చీమలపేట,కాచాపూర్ గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాల్లో కలిపి 1201 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,జిల్లా విద్యాధికారిని మాధవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపివో కిరణ్,కరెంటు ఏఈ అవోక్,పంచాయతీరాజ్ శాఖ అధికారిని సువిశాల,ఆర్ఐలు సంపత్,సదయ్య, గ్రామ సర్పంచుల అధ్యక్ష తన,అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ధరఖాస్తుల వెల్లువ

అడ్డగూడూరు, ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజుధరఖాస్తులు వెల్లువెత్తాయి. శుక్రవారం మండలంలోని బొడ్డు గూడెం, అంజిపేట, చిన్న పడిశాల, జానకిపురం, గ్రామపంచాయతీల్లో మొత్తం ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## అంబేద్కర్ యునివర్శిటి స్నాతకోత్సవంలో గంగాధర విద్యార్థికి బంగారు పతకాలు

గంగాధర,ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యునివర్శిటి హైదరాబాద్‌లో జరిగిన యునివర్శిటి స్నాతకోత్సవంలో గంగాధర గ్రామానికి చెందిన విద్యార్థిని చొప్పదండి స్రవంతికి బి.ఎ.హింది, తెలుగు విభాగాలలోఉపకులపతి సీతారామారావ్ కుసుంబ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నట్లు తెలిపారు. యునివర్శిసిటి స్నాతకోత్సవాలలో బాగంగా విద్యార్థులకు అందించే పథకాలలో హింది,తెలుగు విభాగాలలో పతకం సాధించడంపై గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రెండు విభాలలో రెండు బంగారు పతకాలు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గట్టుభూత్కర్‌లో ప్రజాపాలన గ్రామసభ ప్రశాంతం

గంగాధర,ప్రభాతవార్త.



తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకొని రూపొందించిన ప్రజాపాలన గ్రామసభ మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగింది.మొదటిరోజు దాదాపు 820 దరఖాస్తులు వచ్చినట్లు అధికార వర్గాల తెలిపాయి.ప్రారంభం అయిన మొదట రోజు భారీగా దరాఖాస్తులు రావడం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకొని దరాఖాస్తులు స్వీరకరించినట్లు సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాసారపు శైలజాశ్రీకాంత్,ఎంపిడివో రాజీవ్ మల్హోత్రా,డిప్యూటి తహాసీల్దార్ వినయ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఈ నెల 22న సెంటినరీ కాలనీలో జరిగిన నెట్ బాల్ బాలుర విభాగంలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన చంద్ర మహీధర్, అర్హాన్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. వీరు ఈ నెల 30 నుంచి జనవరి ఒకటి వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయిూద్ అహ్మద్, ప్రధానో పాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థులను అభినందించారు.

# ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి





**మునగాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఐదు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ మేక నాగేశ్వరరావు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని నేలమర్రి గ్రామపంచాయితీ పరిధిలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక సందర్శించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్‌బాబు, ఎంపిడివో విజయలక్ష్మి, ఎస్ఐ లోకేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ సంజీవని హాస్పిటల్‌లో 12 కిలోల కణితి తొలగింపు

## ..ఆపరేషన్ విజయవంతం



**దేవరకొండ, 29డిసెంబర్, ప్రభాతవార్త :** నేరేడుగొమ్ము మండలం వడమటి తండాకు చెందిన హాంలీ అనే మహిళ గత కొనినన నెలలుగా కడుపునొప్పితో, కడుపు ఉబ్బు సమస్యలతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు డాక్టర్లను సంప్రదించగా, స్కానింగ్ చేసి కడుపులో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. ఆలస్యం చేస్తే మహిళ ప్రాణానికి ప్రమాదం భావించి, సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ కృష్ణ , మత్తు వైద్యుడు డా. జవహర్‌లాల్ మహిళకు ఆపరేషన్ చేసి పేషెంట్ కడుపులోంచి 12 కిలోల కణతిని విజయవంతంగా తొలగించారు. అనంతరం డాక్టర్ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ మహిళల గర్భసంచులలో పెరిగే ఇలాంటి అతి పెద్ద గడ్డలను తొలగించాలంటే హైదరాబాద్‌లాంటి పెద్ద నగరాలకు మాత్రమే సాధ్యం అని, ఈ ఆపరేషన్ అనేక రకాల పరీక్షలతోపాటు నిపుణులైన వైద్యులకు మాత్రమే సాధ్యమని, కానీ అతి మారుమూల ప్రాంతమైన దేవరకొండలో ఈ ఆపరేషన్ మొదటిసారి అని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం దేవరకొండలో నెలకొల్పిన సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అనేక రకాల అత్యవసర సమస్యలకు అధునాతన పరీక్షలు నిర్వహించడంతోపాటు అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ఇంత అరుదైన చికిత్స చేయగలిగామని, ఆపరేషన్ అనంతరం పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. అదేవిధంగా పేద మధ్యతరగతి ప్రజలకు తమవంతుగా సేవ చేయాలనే సంకల్పంతో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వైద్య సేవ చేయడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. హాస్పిటల్ అధునాత వైద్యపరికరాలు నిష్ణాతులైన వైద్యులు ఉన్నట్లు తెలిపారు. గొప్ప మానవతా విలువలు కలిగి ఇలాంటి సాహోసపేతమైన వైద్య చికిత్స అందించిన డా.కృష్ణను పలువురు ప్రముఖులు, నాయకులు అభినందించారు. ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ఇతర వైద్య సిబ్బంది నాగ, మంజుల, శాంతి, నందు, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాటం రాజ్‌యాదవ్, కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా (ప్రజాపాలన) అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టారని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం పట్టణంలోని 10,6,4 వార్డులలో ప్రారంభించి అక్కడి నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, 10వ వార్డు కౌన్సిలర్ ఆవుల మమతసాయి యాదవ్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్లా మల్లేష్‌యాదవ్, 6వ వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కట్టబత్తిని ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భారత్‌గౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, బబ్బురి శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ములుగు శ్రీరాములు, కొకుంట్ల బాల్‌రెడ్డి, పచ్చిమాట్ల మనోజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేటలో

మండలంలోని రామాజీపేట గ్రామంలో అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ అనురాధ, బీరయ్య, సర్పంచ్ తిరుమల రమేష్, ఎంపీటీసీ పోషయ్య, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఆర్ఐ విజయసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానాను సందర్శించిన నాణ్యతా ప్రమాణాల బృందం



**చింతపల్లి ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ పల్లె దవాఖానను శుక్రవారం నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్స్ టీం అధికారులు జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు డాక్టర్ మనీష్ అగర్వాల్, డాక్టర్ మంజుల సందర్శించారు. రోజువారీగా ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ, ల్యాబ్, రిఫరల్ సేవలను ఆరా తీశారు. గర్భిణులకు అందించే సేవలు, ఎన్‌సీడీ కార్యక్రమాలను పరిశీలించారు. సిబ్బందితో వారు మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య స్థాయి ప్రమాణాలు పాటించాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాధులతో బాధపడే వారికి మానసిక స్థయిర్యం పెంపొందించాలన్నారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. పల్లె దవాఖానలలో 24 గంటలు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. వారి వెంట డిప్యూటీ డిఎం హెచ్ఓ కృష్ణ కుమారి, డీపీఓ ఉమామహేశ్వరి, జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ రాజేష్, విటీ నగర్ వైద్యాధికారి వంశీ కృష్ణ, కుర్మేడు సర్పంచ్ రాణి రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంఎల్ హెచ్పి యాస్మిన్, శుభ శ్రీ, శోభ, హెచ్ఈఓ వెంకటాచారి, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కొప్పోలు మండలం కొప్పోలు గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్‌లను ప్రతి లబ్దిదారులకు అందజేయడం కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చిందని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశామని తెలిపారు. జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకుంటామని అర్హత ఉన్న ప్రతి లబ్దిదారులకు 6 గ్యారెంటీ స్కీమ్‌లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయి - అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ (పంచాయతీరాజ్) వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, లోతుకుంట ముద్దాపురం, లింగరాజుపెల్లి, పహిల్వాన్‌పురం, వెంకటాపురం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. నూతన ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు పరిచారని, మిగతా గ్యారెంటీల కోసం ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చి తమ తమ గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.